


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

18 వ వసంతంలోకి


మెదక్

సంగారెడ్డి

సిద్దిపేట

బుధవారం 16 ఏప్రిల్ 2025


## యదేచ్ఛగా పరిశ్రమల రసాయన వ్యర్థ జలాలు విడుదల




మిగతా 5లో


## పిఏసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

– పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి




మిగతా 5లో


## భూ భారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి కలెక్టర్



◆జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.

◆కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆర్డీవోలు,తాసిల్దార్లు, సివిల్ సప్లై అధికారులతో భూ భారతి చట్టం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్




మిగతా 4లో


## అర్హులైన ,పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు






మిగతా 8లో


## భూ భారతిని సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి

: జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




మిగతా 4లో

# ప్రభావవంతమైన నాయకత్వంపై కార్యశాల

## ఎంబీఏ విద్యార్థులతో తమ అనుభవాలను పంచుకున్న పరిశ్రమ నిపుణులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్, తమ ఎంబీఏ విద్యార్థుల కోసం ప్రభావవంతమైన నాయకత్వం (ఎఫెక్టివ్ లీడర్ షిప్)పై పరివర్తన కలిగించే మూడు రోజుల అనుభవపూర్వక కార్యశాలను ఇటీవల విజయవంతంగా నిర్వహించింది. విశ్లేషణాత్మక, అనుభవపూర్వక అభ్యాస పద్ధతుల ద్వారా విద్యార్థుల నాయకత్వ సామర్థ్యాలను మరింతగా పెంచడం ఈ వర్క్ షాప్ ప్రధాన లక్ష్యం. పాఠ్యాంశాలు, వాస్తవ ప్రపంచంలో జరుగుతున్నది- రెండింటిపై అవగాహన కల్పించేలా రూపొందించిన ఈ కార్యశాల స్వీయ-అవగాహన సాధనాలు, భావోద్వేగ మేధస్సు శిక్షణ, నాయకత్వ శైలి విశ్లేషణ, ముఖాముఖి అనుకరణలు, సినిమాటిక్ కేస్ స్టడీస్ లను అందించింది. నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి, వ్యక్తిగత, వృత్తిపరమైన వృద్ధిపై లోతైన అవగాహనను పెంపొందించేలా దీనిని రూపొందించారు. స్వీయ అవగాహన, వ్యక్తిత్వ అంతర్దృష్టులను పెంపొందించేలా ఎంబీటీఐ, బిగ్ ఫైవ్ పర్సనాలిటీ టెస్ట్, జోహారీ విండో, ఎడ్గార్ స్కీన్ కెరీర్ యాంకర్స్ వంటివి విద్యార్థులు వారి ప్రధాన లక్షణాలను, ప్రేరణాత్మక అంశాలను అన్వేషించడానికి వీలు కల్పించాయి.

భావోద్వేగ మేధస్సు అభివృద్ధి కోసం స్వీయ అవగాహన, భావోద్వేగ నియంత్రణ, సానుభూతి తో కూడిన నాయకత్వంపై కేంద్రీకృత సెషన్ లు, ఇంటరాక్టివ్ కేస్ స్టడీస్ అందించారు. నాయకత్వ శైలి అన్వేషణ కోసం డేనియల్ గోల్మాన్ ఆరు




నాయకత్వ శైలులతో కూడిన ఫ్రేమ్ వర్క్ ను ఉపయోగించి, రోల్ ప్లేలు, ఆడియో విజువల్ వ్యాయామాలు, దృశ్య ఆధారిత అభ్యాసం ద్వారా వారి ప్రత్యేకమైన నాయకత్వ విధానాన్ని కనుగొన్నారు.

సినిమా ఆధారిత అభ్యాసం ద్వారా, చక్ దే ఇండియా, మైదాన్ వంటి చిత్రాలను ప్రదర్శించి, నిజ జీవిత ప్రేరేపిత కథనాలలో చిత్రీకరించిన నాయకత్వ లక్షణాలను గుర్తించడానికి, వాటిని మూల్యాంకనం చేయడానికి విద్యార్థులను ప్రేరేపించారు. పీపాల్ హెచ్ఆర్ అసోసియేట్స్ వ్యవస్థాపకుడు పి.వి.కృష్ణారావు, ఎన్టీపీసీ మాజీ జీఎం (హెచ్ఆర్) వి.శివప్రసాద్, స్వతంత్ర కన్సల్టెంట్ వి.ఎల్.ఎన్.రావు వంటి ప్రముఖుల బృందం ఈ కార్యశాలను నిర్వహించింది.

బీస్కూల్ డైరెక్టర్ డాక్టర్ దివ్య కీర్తి గుప్తా పర్యవేక్షణలో, అధ్యాపకులు డాక్టర్ పి.నాగప్రియ, డాక్టర్ మోను సింగ్, డాక్టర్ మీరా పీతాంబరన్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. సామాజిక బాధ్యత, సమర్థత, ముందు చూపు గల నాయకులను రూపొందించడంలో గీతం నిబద్ధతకు ఈ కార్యశాల ఓ నిదర్శనంగా నిలుస్తుంది.

# ప్రజా (కాంగ్రెస్) ప్రభుత్వాన్ని కూలుస్తామన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

**-కూలదొయడానికి ఆర్థిక వనరులు ఇస్తామన్న వారిపై సైతం చర్యలు తీసుకోవాలి - రాజ్యాంగాన్ని అవమానించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడు -కేసు నమోదు చేయాలని కోరుతూ కూకట్ పల్లి ఏసిపికి ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నేతలు**




కూకట్ పల్లి మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోయాలని వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు కూకట్ పల్లి ఏసిపి శ్రీనివాస్ రావు కు కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు ఈ నాగిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాదు ప్రతాపరెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పై కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేశారు. తెలంగాణ ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు, ప్రజల చేత రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసే కుట్రకు పాల్పడినందుకు దుబ్బాక ఎమ్మెల్యే కొఠ ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరారు. తెలంగాణలో ప్రజలచే రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన ప్రభుత్వాన్ని కూలదోసేలా కుట్రపూరితమైన ప్రకటనలు చేసిన దుబ్బాక నియోజకవర్గ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అభ్యర్థించారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం జరిగిన నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం మొత్తం మీద పలువురు వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ డీలర్లు తనను సంప్రదించి, కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడానికి సిద్ధంగా ఉన్నారు అని చెప్పారు. ఈ చర్య ద్వారా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూలదోసి, తమ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న ఉద్దేశం ఉన్నదని పేర్కొన్నారు. తాము భావిస్తున్న దాని ప్రకారం ఈ ప్రకటనలు ఒక సీనియర్ ప్రజా ప్రతినిధి చేయడం ప్రజాస్వామ్యానికి శత్రుత్వంగా భావించాలి అన్నారు. ఇలాంటి ప్రకటనలు అవినీతిపరమైన నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ మాఫియా వలయాల ప్రమేయాన్ని సూచిస్తున్నాయని అన్నారు. ఇది రాష్ట్రంలో చట్టబద్ధమైన పరిపాలనకు ముప్పుగా మారే ప్రమాదం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తో పాటు ఆయన్ను కలిసిన పేరులేని వ్యాపారులు, రియల్టర్లు మీద కూడా కేసులు నమోదు చేయాలని, నల్లధనం మాఫియా, మనీ లాండరింగ్ ద్వారా ప్రోత్సహించబడుతున్న ఈ కుట్రపై పూర్తి స్థాయిలో విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే పదవిలో ఉంటూ రాజ్యాంగాన్ని అవమానించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేసిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పై త్వరలోనే స్పీకర్, గవర్నర్ లకు ఫిర్యాదు చేస్తామని శేరి సతీష్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల మైకల్, కొండల్ రెడ్డి, విట్టల్ రెడ్డి, సాయి రెడ్డి, దేవ సహాయం, అక్బరుద్దీన్, రాజు ముదిరాజ్, కొమ్ము బాబు, గిరి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ భాషా సమ్మాన్ యువ పురస్కారం

**- ఎంపికైన డా. గిన్నారపు ఆదినారాయణ**



ముషీరాబాద్ మేజర్ న్యూస్ :ఉస్మానియా యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవి, రచయిత, విమర్శకుడు డా. గిన్నారపు ఆదినారాయణ కు కోల్ కత్తా లోని భారతీయ భాషా పరిషత్ 2025 సంవత్సరానికి గాను యువ పురస్కారాన్ని ప్రకటించారు. తెలుగు భాష సాహిత్య పరిశోధన, సృజనాత్మక సాహిత్య రంగంలో కృషి చేసినందుకు గాను ఈ పురస్కారాన్ని ప్రకటించడం జరిగింది. ప్రధానోత్సవం మే 01, 2025 కోల్ కత్తా లో జరుగుతుంది. ఈ మేరకు భారతీయ భాషా పరిషత్ అధ్యక్షురాలు డాక్టర్ కూసుమ్ ఖేవాణి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# దేశంలోనే తొలి గేర్డ్ ఎలక్ట్రిక్ మోటార్‌బైక్ తయారీ కేంద్రంగా మేటర్ కంపెనీ



ఖైరతాబాద్ మేజర్ న్యూస్ :వేగవంతమైన తయారీ, స్థిరమైన చలనశీలత లక్ష్యంగా భారతీయ ఇన్నోవేషన్ సంస్థ మేటర్ కంపెనీ తన తొలి అంతర్జాతీయ స్థాయి మ్యానుఫాక్చరింగ్ హబ్‌ను గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లోని చంగోదర్‌లో ప్రారంభించింది. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్రభాయ్ పటేల్ ఈ తయారీ కేంద్రాన్ని అధికారికంగా ప్రారంభించారు. ఈ కేంద్రం, భారతదేశం విద్యుత్ వాహనాల రంగంలో నూతన ఒరవడిని సృష్టించే దిశగా కీలకంగా మారనుంది. ప్రపంచంలోనే తొలిసారిగా గేర్లు కలిగిన విద్యుత్ మోటార్‌బైక్ ు మేటర్ ఎరా ఉత్పత్తి ద్వారా మేటర్, స్థిరమైన భవిష్యత్తు మొబిలిటీని లక్ష్యంగా పెట్టుకుంది. 2.25 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించిన ఈ తయారీ కేంద్రం, ఇండస్ట్రీ 4.0 ప్రమాణాలకు అనుగుణంగా అభివృద్ధి చేయబడింది. ఇందులో పవర్‌ప్యాక్, పవర్‌ట్రైన్, వాహన అసెంబ్లీ లైన్లు, కఠిన పరీక్షల కోసం ప్రత్యేక టెస్ట్ ట్రాక్ కూడా ఏర్పాటు చేశారు. వర్టికల్ ఇంటిగ్రేషన్, లీన్ మానుఫ్యాక్చరింగ్ నిబంధనలపై ఆధారపడి పనిచేస్తున్న ఈ కేంద్రం అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో ఉత్పత్తిని నిర్ధారిస్తుంది. ప్రస్తుతం ఒకే షిఫ్ట్‌లో రోజుకు 25 వాహనాల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ఈ కేంద్రం, దేశవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు భవిష్యత్తులో ఏడాదికి 1,20,000 యూనిట్ల ఉత్పత్తి సామర్థ్యానికి విస్తరించనుంది. మేటర్ ఎరా త్వరలో అనేక నగరాల్లో విక్రయానికి అందుబాటులోకి రానుంది. ఈ సదుపాయం ద్వారా మేటర్, ఎలక్ట్రిక్ వాహనాల పవర్‌ట్రైన్‌లు మరియు బ్యాటరీలలో ఆవిష్కరణను మెరుగుపరచాలని, ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. భారతదేశం స్థిరమైన మొబిలిటీ దిశగా వేగంగా కదులుతున్నదానికి ఇది చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది. పర్యావరణ పరిరక్షణకు సంకల్పబద్ధంగా మేటర్ గిర్ అడవిలో అడవి సంరక్షకులకు ఒక ఎరా మోటార్‌బైక్‌ను అందిస్తోంది. ఈ నిశ్శబ్ద, శూన్య ఉద్గార వాహనం గస్తీ సామర్థ్యాన్ని పెంచి, అడవి జీవులకు వ్యాధి వ్యాప్తిని తగ్గించడంలో దోహదపడుతుంది. "మేక్ ఇన్ ఇండియా", "ఇన్నోవేట్ ఇన్ ఇండియా" వంటి ప్రభుత్వ కార్యక్రమాలకు అనుగుణంగా, మేటర్ తయారీ కేంద్రం వైబ్రేంట్ గుజరాత్ 2022 ఎంవోయూ కింద వచ్చే మూడు సంవత్సరాల్లో 2,000కు పైగా ఉద్యోగాలు సృష్టించనుంది. ఈ సందర్భంగా మేటర్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ మోహల్ లాల్‌భాయ్ మాట్లాడుతూ, "ఈ మార్పు సందర్భం మేటర్ మరియు భారతదేశ ఈవి వ్యవస్థకు ఒక మైలురాయి. మేము టెక్నాలజీ మరియు ఆవిష్కరణల ద్వారా మొబిలిటీని తిరిగి నిర్వచించాలన్న మా కల ఈ కేంద్రంలో ప్రతిబింబిస్తోంది" అని తెలిపారు. అలాగే వ్యవస్థాపకుడు మరియు సివోవో అరుణ్ ప్రతాప్ సింగ్ పేర్కొంటూ, "ఈ సదుపాయ ప్రారంభం మా నూతన ఆలోచనలు మరియు వినియోగదారుడిని కేంద్రంగా ఉంచిన అభివృద్ధి లక్ష్యానికి తార్కాణం. మేము 'స్వర్ణిమ్ భారత్': వారసత్వం మరియు అభివృద్ధి స్ఫూర్తిని గౌరవంగా ముందుకు తీసుకెళ్తున్నాము" అని వివరించారు.

# భారతదేశంలో మొట్టమొదటి రోబోటిక్ మోకాలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన ప్రముఖ రోబోటిక్ మోకాలు సర్జన్ డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: భారతదేశంలో మొట్టమొదటి (బహుశా ప్రపంచంలోనే మొట్టమొదటి) రోబోటిక్ మోకాలి మార్పిడి శస్త్రచికిత్సను కేర్ హాస్పిటల్స్లో కన్సల్టెంట్ రోబోటిక్ మోకాలు మార్పిడి సర్జన్ మరియు ఎస్ జి ఆర్థో కేర్ వ్యవస్థాపకుడు డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి విజయవంతంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన విశేషాలను తెలియజేయటానికి మంగళవారం హైదరాబాద్లోని ప్రెస్ క్లబ్ లో ఒక సమావేశం నిర్వహించారు.

విశాఖపట్నంలోని కేర్ హాస్పిటల్స్లో అత్యంత సంక్లిష్టమైన ఈ కేసుకు విజయవంతంగా చికిత్స చేశామని డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి చెబుతూ 50 ఏళ్ల రోగికి అత్యంత సవాలుతో కూడిన వైద్య చరిత్ర ఉందన్నారు. సాంప్రదాయపరంగా చూస్తే, అటువంటి కేసులకు 18 నెలల కాలంలో పలు మార్లు శస్త్రచికిత్సలు అవసరమవుతాయి, వీటిలో ఇంప్లాంట్ తొలగింపు, వైకల్య దిద్దుబాటు చివరికి కీళ్ల మార్పిడి వంటి శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉంటుంది. అయితే ఈ విధానాలు అనుసరించాల్సిన అవసరం లేకుండానే అధునాతన వెలిస్ రోబోటిక్ సిస్టమ్ను ఉపయోగించి రోగి వైకల్యాన్ని విజయవంతంగా సరిదిద్దామన్నారు. ఇప్పటికే ఉన్న ఇంప్లాంట్ను తొలగించాల్సిన అవసరం లేకుండా ఒకే ప్రక్రియలో మొత్తం మోకీలు మార్పిడిని నిర్వహించామని ఆయన చెబుతూ ఈ వినూత్న విధానం ఫలితంగా రోగి గణనీయంగా వేగంగా కోలుకోవడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో డాక్టర్ రవిచంద్ర వట్టిపల్లి శస్త్రచికిత్స చేసిన తీరును ప్రదర్శించారు. ఆర్థోపెడిక్స్లో ఉపయోగించిన అధునాతన పద్ధతులు, రోబోటిక్ సాంకేతికత యొక్క విప్లవాత్మక ప్రభావాన్ని వివరించారు. వైద్య చికిత్స లో ఇది ఒక ముఖ్యమైన పురోగతి అని ఆయన వెల్లడిస్తూ రోబోటిక్ టెక్నాలజీ సాంప్రదాయ శస్త్రచికిత్స యొక్క పరిమితులను అధిగమించిందన్నారు. రోగి యొక్క ప్రత్యేకమైన శరీర నిర్మాణ శాస్త్రానికి అనుగుణంగా ఖచ్చితత్వంతో చికిత్స చేయటానికి ఈ విధానం తమకు వీలు కల్పించిందన్నారు.

## భూ భారతి చట్టంపై మండలాల్లో అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలి కలెక్టర్

◆జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరితగతిన ప్రారంభించి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి.

◆కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఆర్డీవోలు,తాసిల్దార్లు, సివిల్ సప్లై అధికారులతో భూ భారతి చట్టం, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై సమీక్షించిన కలెక్టర్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి....భూ భారతి చట్టంపై అవగాహన సదస్సులను పక్కాగా నిర్వహించాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్‌లి అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు భూభారతి చట్టం, జిల్లాలో ధాన్యం కొనుగోలు నిర్వహణ తీరు పై అదనపు కలెక్టర్ నగేష్ ఆర్డీవోలు, తాసిల్దార్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... భూ భారతి లో.. హక్కుల రికార్డ్ లలో తప్పుల సవరణకు అవకాశం, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేసేందుకు గాను ముందుగా భూముల సర్వే, మ్యాప్ తయారీ, గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారానికి రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ, మొదలగునవి భూ భారతిలో కీలక అంశాలని వెల్లడించారు. ఈ చట్టంపై ప్రతి రోజు రెండు మండలాల చొప్పున ఉదయం, మధ్యాహ్నం సమయంలో ఆరు రోజుల్లో జిల్లాలో గల 12 మండలాల్లో అవగాహన సదస్సులను సజావుగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయా సదస్సులలో ప్రజలకు ఈ చట్టంపై నిశితంగా అవగాహన కల్పించాలన్నారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తీసుకొచ్చిన లిభూ భారతిలి ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, వకీలు, రైతు సంఘాల నాయకులు, సభ్యులను కూడా ఈ సదస్సులో భాగస్వామ్యం చేయాలని, చట్టంలో ఉన్న ప్రాధాన్యత అంశాల వివరాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా కరపత్రంపై ముద్రించాలన్నారు. ఆర్ఓఆర్ తప్పుల సవరణ సెక్షన్-4, 5, 7 ల గురించి, అలాగే ఏ సమస్యకి ఎలా అప్పీల్ చేసుకోవాలి అనే అంశం మీద క్షుణ్ణంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈ సదస్సులో అవగాహన కల్పించాలన్నారు.అలాగే జిల్లాలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామన్నారు. మిగిలిన కొనుగోలు కేంద్రాలను కూడా త్వరితగతిన ప్రారంభించాలని, కేంద్ర నిర్వాహకులు ప్రతి రోజు కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో ఏర్పాటైన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు పూర్తైన వెంటనే ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు వివరాలను నమోదు చేయాలని, తద్వారా సకాలంలో రైతులకు డబ్బులు అందుతాయని, అకాల వర్షాల వల్ల ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎక్కువ రోజుల వరకు కేంద్రంలోని పెట్టుకోకుండా తేమ శాతం రాగానే కాంటా పూర్తిచేసి, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలన్నారు. నిత్యం అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, పౌరసరఫరాల శాఖ అధికారులు రోజుకు ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి, పరిశీలించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ భుజంగరావు,ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్రారెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో సమ్మర్ యాక్షన్ ప్లాన్ ద్వారా. పక్క ప్రణాళికతో త్రాగునీటి సరఫరా కలెక్టర్

✦ త్రాగునీటి సరఫరా ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలి.

✦ త్రాగునీటి సరఫరా,, ఇందిరమ్మ గృహ నిర్మాణాలు పురోగతిపై అధికారులతో సమీక్షించిన జిల్లా మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి..... త్రాగునీటి సరఫరా లో వచ్చే ఇబ్బందులను సత్వరమే పరిష్కరించాలని , ప్రజలకు ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు రాకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ప్రజావాణి హాలు నందు వేసవిలో త్రాగునీటి సరఫరా, ,ఇందిరమ్మ గృహ నిర్మాణాల పురోగతి విషయాలపై అదనపు కలెక్టర్ నగేష్, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిపిఓ యాదయ్య, డిఆర్ఓ భుజంగరావు, హౌసింగ్ పీడీ మాణిక్యం సంబంధిత ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ అధికారులు, మున్సిపల్ కమిషనర్, స్పెషల్ ఆఫీసర్స్, ఎంపీడీవోలు, ఎం పి ఓ లతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వేసవికాలం పూర్తి చేసుకోని వర్షాలు వచ్చేవరకు త్రాగు నీటి సరఫరా అంశం పై అప్రమత్తంగా ఉండాలని, క్షేత్ర స్థాయిలో త్రాగు నీటి సరఫరాలో వచ్చే ఇబ్బందులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అన్నారు. ప్రత్యేక సమ్మర్ యాక్షన్ ప్లాన్ రూపొందించి తద్వారా చర్యలు చేపట్టాలన్నారుత్రాగునీటి సరఫరాకు సంబంధించి జిల్లాలో రూపొందించుకున్న ప్రణాళిక , నీటి సరఫరా లో ఎదురవుతున్న సమస్యలు, వాటిని పరిష్కరించేందుకు తీసుకుంటున్న చర్యలు , నీటి పునరుద్ధరణ వివరాలు తెలియజేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరాకు సంబంధించి అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధంగా ఉన్నామని అన్నారు. తాగునీటి సరఫరాకు సంబంధించి క్షేత్రస్థాయి నుంచి రెగ్యులర్ ఫీడ్ బ్యాక్ తీసుకోవాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి త్రాగునీరు ఇబ్బందులు తొలగించి ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా సప్లిమెంట్ చేయాలని పేర్కొన్నారు. రానున్న రెండు నెలల పాటు క్షేత్రస్థాయిలో త్రాగునీటి సరఫరా లో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా చూడాలని, త్రాగునీటి సరఫరా ను ప్రతిరోజు పర్యవేక్షించాలని . ప్రత్యామ్నాయ ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు త్రాగునీరు సరఫరా అవుతున్న హ్యాబిటేషన్స్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించి రిపోర్టు అందించాలన్నారు. అవసరమైన మేర సిబ్బందిని నియమించుకొని భూగర్భ జలాల నీటి స్థాయిని ఎప్పటికప్పుడు గమనిస్తూ జిల్లాలో అవసరమున్న వారికి ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారుఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికలో దారిద్య్రరేఖకు దిగువన ఉన్న కుటుంబాలను ఎంపిక చేయాలని తెలిపారు. ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఉండాలని సూచించారు. ప్రతి గ్రామం నుండి లబ్ధిదారుల జాభితా తయారు చేయాలని అట్టి జాబితా ప్రకారం విచారణకు గెజిటెడ్ అధికారులను విచారణ అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. ప్రతి గెజిటెడ్ అధికారికి 200 మంది లబ్ధిదారుల జాభితా ఇవ్వడం జరుగుతుందని, ప్రతి రోజు కనీసం 25 మంది లబ్ధిదారుల విచారణ చేపట్టి ఇట్టి ప్రక్రియను 8 రోజుల్లో పూర్తి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్, మిషన్ భగీరథ, మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మాటూర్ గ్రామంలో ఘనంగా ఘనంగా డా.,బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని మాటూర్ గ్రామంలో సోమవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత,డ్రాఫ్ట్ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి నిఘనంగా నిర్వహించడం జరిగింది, ఆయా గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘల ఆధ్వర్యంలో డప్పుచప్పుళ్ల తో పురవిధులగుండా ర్యాలీ నిర్వహించి పిల్లలు, పెద్దలు, యువకులు, పలువురు నాయకులు, అధికారులు అంబేద్కర్ విగ్రహానికి పూజాకార్యక్రమాలు నిర్వహించి,పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈయొక్క కార్యక్రమంలో మక్సుద్ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిని సమర్థవంతంగా క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లాలి

### - 17 నుంచి 30 వరకు రైతులకు అవగాహన సదస్సులు

### : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిది:తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక భూ చట్టం" భూభారతి" ని సమర్థవంతంగా, క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు రెవెన్యూ అధికారులకు పిలుపునిచ్చారు. మంగళవారం కలెక్టరేట్లో రెవెన్యూ అధికారులతో మాట్లాడారు. తేదీ :16-04-2025 రోజు బుధవారం ,రెవెన్యూ అధికారులకు శిక్షణ , రైతులకు తేదీ : 17 నుంచి 30 వరకు మండలాలవారీగా అవగాహన సదస్సులు వుంటాయని అన్నారు . నూతన భూభారతి పోర్టల్ ను ఓపెన్ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతిష్టాత్మక నూతన భూ చట్టం భూభారతిని సమర్థవంతంగా క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అధికారులు ఆదేశించారు. భూభారతి రైతుల సమస్యలు పరిష్కరించి, భూముల వివాదాలు లేకుండా జిల్లాను తీర్చిదిద్దా లని అన్నారు. రైతులు కార్యాలయాల చుట్టూ, అధికారుల చుట్టూ తిరగకుండా ఉండేందుకు భూభారతిని పకడ్బందీగా అమలు చేయాలన్నారు. రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా,గ్రామ, మండల ,జిల్లా స్థాయిలో రైతులు ప్రజలు లేవనెత్తే సందేహాలకు అర్థమయ్యే భాషల్లోని సమాధానాలు చెప్పి , భూ సమస్యలకు పరిష్కారాలు చూపాలని, రెవెన్యూ అధికారులకు కలెక్టర్ సూచించారు. రైతులు ఈ అవగాహన కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ అన్నారు .

## బీరప్ప జాతర లో పాల్గొన్న టి జి ఐ ఐ సి చేర్మెన్ నిర్మల రెడ్డి



కంది మేజర్ న్యూస్: సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని మక్త అల్లూరు గ్రామంలో బీరప్ప జాతరను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ జాతరలో టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మలారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్మలారెడ్డి మాట్లాడుతూ, "గ్రామాల్లో జాతరల నిర్వహణ వల్ల గ్రామస్థుల మధ్య ఐక్యమత్యం బలపడుతుంది. ఈ సంప్రదాయాలను తరతరాలకూ కొనసాగించాలి" అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జూలకంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.


# యదేచ్ఛగా పరిశ్రమల రసాయన వ్యర్థ జలాలు విడుదల

- చర్యలు తీసుకోవాలని వ్యవసాయ సాంకేతిక ఆత్మ కమిటీ డైరెక్టర్ పి.లక్ష్మారెడ్డి ఫిర్యాదు
- రసాయన వ్యర్ధ జలాల శాంపిల్స్ సేకరించిన పిసిబి అధికారులు

జిన్నారం మేజర్ న్యూస్:ఐడిఏ బొల్లారం మున్సిపాలిటీ పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమలు యదేచ్ఛగా బహిరంగ ప్రదేశాల్లోకి రసాయన వ్యర్థ జలాలను విడుదల చేస్తూ రైతులకు, స్థానిక ప్రజలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తున్నయని పటాన్ చెరు వ్యవసాయ సాంకేతిక ఆత్మ కమిటీ డైరెక్టర్, జిల్లా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు పి.లక్ష్మారెడ్డి పిసిబి అధికారులకు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే పలుమార్లు ఫిర్యాదులు చేసిన పిసిబి అధికారులకు చరవాణితో సమాచారం ఇచ్చిన స్పందించలేరని తెలిపారు. మరోసారి నేరుగా పిసిబి కార్యాలయానికి వెల్లి వ్యర్థ రసాయనాల విడుదలపై ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పిసిబి



అధికారి కుమార్ పాఠక్ ను కలిసి పరిశ్రమలు విడుదల చేస్తున్న రసాయన వ్యర్థ జలాలతో తీవ్ర ఇబ్బందులు భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానిక ప్రజలు, రైతులు నష్టపోతున్నారని విన్నవించారు. వ్యర్థ జలాలు




విడుదల చేస్తున్న పరిశ్రమలపై తగువిధంగా కట్టిన చర్యలు తీసుకొని రైతులను ఆదుకోవాలని, భూగర్భ జలాలు కలుషితమావకుండా చూడాల్సిన బాధ్యత మీకు ఉందని డిమాండ్ చేశారు. రసాయన వ్యర్థ జలాలు పారుతున్న ప్రదేశాలను అధికారులతో కలిసి నాయకులు పరిశీలించారు.

**పిసిబి అధికారి ఈ ఈ కుమార్ పాఠక్ వివరణ**

ఈ మేరకు పి సి బి అధికారి ఈ ఈ కుమార్ పాఠక్ ఆదేశాల మేరకు ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ రవీందర్ పారిశ్రామికవాడలో పర్యటించి పలు పరిశ్రమల బయట కాలువలో పారుతున్న రసాయన వ్యర్ధ జలాల శాంపిల్స్ సేకరించారు. ఈ మేరకు ఫోన్ లైన్ లో పిసిబి అధికారి ఈ ఈ కుమార్ పాఠక్ ను వివరణ కోరగా.. పర్యావరణానికి రైతులకు నష్టం వాటిల్లేల వ్యవహరిస్తున్న పరిశ్రమలపై పరిశ్రమల రసాయన వ్యర్థా జలాల శాంపిల్స్ సేకరించామని రిపోర్టుల ఆధారంగా కట్టిన చర్యలు తీసుకుంటామని పిసిబి అధికారులు స్పష్టం చేశారు. చర్యలు తీసుకోవడంలో ఉపేక్షించేది లేదన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటయ్య,రాములు, పాండు, పిసిబి సిబ్బంది, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి హరీష్ రావు

రామచంద్రాపురం మేజర్ న్యూస్ :పటాన్చెరు నియోజవర్గం తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధి లో గౌరవనీయులు మాజీ మంత్రి వర్యులు తన్నీరు హరిశరావు తో బాలగౌని రాములు గౌడ్ మరియు సాయి చందన్ గౌడ్ ఆధ్వర్యంలో ఎయిర్పాటు చేసిన చలివేంద్రం ను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జి ఆదర్శ రెడ్డి కార్పొరేటర్ మెట్టుకుమార్ యాదవ్ గారు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీకాంత్ గౌడ్ , శ్రీధర్ చారీ బుచ్చిరెడ్డి (పాక్స్ చైర్మన్ ),దేవేందర్ యాదవ్ , రవీందర్ రెడ్డి గారు,శ్రీకాంత్ రెడ్డి , కుమార్ యాదవ్ , మధు (పాక్స్ వైస్



చైర్మన్ ),దయాకర్ రెడ్డి ,బాబ్జి ,శ్రీపాల్ రెడ్డి , నాగరాజు , మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## - పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : పట్టణంలో మంగళవారం నాడు గంజ్ మార్కెట్ యాడ్ లో, మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, టీజీఐఐసీ చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ గడీల రాంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, డైరెక్టర్ విట్టల్ రెడ్డి, శేఖర్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్ద గొల్ల అంజనేయులు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిద్ధన్న,మార్కెట్ కమిటీ ఛైర్మేన్ సదాకుల కుమార్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మేన్ కంది కృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్ట్ మధుకర్ రెడ్డి, భారడి శివ, నాగుల విజయ్ కుమార్, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటీసి లు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు మరియు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అగ్నిమాపక వారోత్సవాలు



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : అగ్నిమాపక వారోత్సవాలలో భాగంగా మంగళవారం నాడు సదాశివపేట స్థానిక ఆర్టీసి బస్టాండ్ సిబ్బందికి మరియు ప్రయాణీకులకు అగ్ని ప్రమాదాల పై అవగాహన కల్పిస్తు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు నివారణ చర్యలని గురించి వివరించడం జరిగింది. అలాగే స్టానికంగా వున్న జ్యోతి థియేటర్, మహేశ్వరి థియేటర్ మరియు కాసం షాపింగ్ మాల్ నందు కూడా ఇట్టి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహన కార్యక్రమలలో స్టానిక అగ్ని మాపక కేంద్రం అధికారి ఎస్.బిక్షపతి మరియు సిబ్బంది అర్.రవికుమార్, టి.శ్రీశైలం, ఎం. రాజ్‌కుమార్, జె. రవీందర్ లు పాల్గొన్నారు.

### ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో

# సిసి రోడ్డు పనులు ప్రారంభం



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : మన ప్రజా ప్రభుత్వంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి సహకారంతో, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, సిడిసి చైర్మన్ రామ్ రెడ్డి కృషితో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల క్రింద మిలిగిరిపేట గ్రామ పరిధిలో సుమారు 19 లక్షల రూపాయలతో మంగళవారం నాడు సీసీ రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, మండల మైనార్టీ అధ్యక్షుడు షాబుద్దీన్, మహేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఏశోబు నిజాముద్దీన్ గ్రామస్తులు రామచంద్రారెడ్డి, శివారెడ్డి, నరసింహారెడ్డి, సంగారెడ్డి, జనార్దన్ రెడ్డి, భాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వివరాలు అందించాలి




పెద్దశంకరంపేట, మేజర్ న్యూస్ : వచ్చే సంవత్సరం విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించడానికి వారి సంఖ్య, కొలతలు వెంటనే సెర్ప్ సిబ్బందికి అందించాలని ఎంఈఓ డి. వెంకటేశం అన్నారు. మంగళవారం మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన హెచ్ఎంల సమావేశంలో ఆయన మాట్లాడారు. పాఠశాలలకు సంబంధించిన అన్ని ఆన్లైన్ వివరాలను సెలవులు వచ్చేలోగా అందించాలని సూచించారు. ఈ సమావేశంలో కాంప్లెక్స్ హె ఎం విఠల్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



మునిపల్లి మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు మంగళవారం నాడు మునిపల్లి మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించి 44 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ , షాది ముబారక్ చెక్కులను రాయికోడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూరి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిల్లోడి సతీష్ లు అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో గంగభవాని, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ బుర్కల పాండు, ఆర్ ఐ సుభాష్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి రజతోత్సవ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి

## - పార్టీ ముఖ్య నేతలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ గారు.

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఈ నెల 27వ తేదీన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. సదాశివపేట పట్టణ బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలతో సమావేశం అయ్యారు. కేసీఆర్ బహిరంగ సభ సమయ సందర్భాన్ని ఎమ్మెల్యే వివరించారు. వార్డు నుంచి కుల సంఘాల నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు, బహిరంగ సభకు ఒక రోజు ముందు ప్రతి వార్డులో జెండా ఆవిష్కరణ చేసుకోవాలన్నారు. కేసీఆర్ బహిరంగ సమావేశంలో దేశ రాజకీయంలో చర్చ జరుగుతుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది, ఎన్నికలు



ఎప్పుడూ వచ్చిన బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉంది, బిఆర్ఎస్ ను ఆశీర్వదించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారని అన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొండాపూర్ మేజర్ న్యూస్:ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి అన్నారు. మంగళవారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, తొగర్ పల్లి ల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లు ప్రారంభించారు . ఈ సందర్భంగా టీజీఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో కలిసి మాట్లాడుతూ 17శాతం తాలు తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం గ్రేట్ సన్ క్వింటాల్కు 2320 రూపాయలు కామన్ గ్రేడ్ ధర క్వింటాలకు 2300 రూపాయలు పొందాలని సూచించారు . ప్రభుత్వం సన్నా ప్రభుత్వం సన్న రకం వరికి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను కల్పించిందన్నారు . రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొంది ఆర్థికంగా లాభ పడాలని సూచించారు . తరుగు లేకుండా రైతులకు మోసం చేయకుండా ప్రభుత్వం ప్రతి గింజ



కొనుగోలు చేస్తున్న అని రైతులను కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు గురి చేయకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, సొసైటీ చైర్మన్ లు పవన్ కుమార్, రాజు సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి , కాంగ్రెస్ నాయకు కాంగ్రెస్ నాయకులు ఎల్ .శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ , టిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి మల్లేశం, రాం చంద్రయ్య, ప్రేమానందం , తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో గణేష్ ఉన్నారు

# బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

***◆ మండలంలోని యువత విద్యవంతులు అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి ◆ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన శ్రీకాంత్***



రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని జంమ్గి (కె) గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తిరుమల శ్రీకాంత్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా నాయకుడు తిరుమల శ్రీకాంత్ మాట్లాడుతూ బలహీన వర్గాల ఆశాజ్యోతి మొట్టమొదటి భారత న్యాయ శాఖ మంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల రూపు రేఖలు మార్చిన దేవుడు అని, తను జీవితంలో ఎదుర్కొన్న ఎన్నో అవమానాలను తట్టుకొని సమాజంలో కుల వ్యవస్థను,అంటరానితనాన్ని రూపుమాపి బడుగు బలహీన వర్గాల దేవుడిగా నిలిచారని, ఆయన అన్నారు. మధ్యప్రదేశ్ లోని మేవ్ కంటోన్మెంట్ లో జన్మించి విద్యతోనే సమాజాన్ని పూర్తిగా మార్చొచ్చు అనే ఉద్దేశంతో ప్రపంచంలోనే ఎక్కువ డిగ్రీలు పొందిన గొప్ప వ్యక్తిగా కీర్తికెక్కిన అంబేద్కర్ మన భారత దేశంలో పుట్టడం అదృష్టంగా భావించాలని ఆయన అన్నారు. యువత విద్యావంతులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుంటే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించొచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీకాంత్, బి.నర్సింలు, సంజీవులు, మొగులయ్య, రాజు, అశోక్,నర్సింలు, గాలప్ప గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# నాయీ బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి

## -అధ్యక్ష, కార్యదర్శి లక్డారం మాణిక్ ప్రభు, శ్రీశైలం

సంగారెడ్డి మేజర్ న్యూస్:సంగారెడ్డి:నాయీ బ్రాహ్మణులు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం లు పేర్కొన్నారు. మంగళవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీ హాల్లో సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హక్కుల కోసం సంఘ సభ్యులు అంతా కలిసి కట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. సంఘం నూతన కమిటీ ఏర్పడి రెండు నెలలోనే ఎన్నో సమస్యలు పరిష్కరించుకున్నామని, మృతి చెందిన నాగరాజు కుటుంబ సభ్యులకు సంఘం తరపున ఆర్థిక సాయం చేశామన్నారు. ఈ సమావేశంలో భవిష్యత్ కార్యచరణ రూపొందించుకున్నట్లు తెలిపారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ఉపాధ్యక్షులు రంజోల్ ప్రభు, కోశాధికారి శేఖర్, మురారి నాయి, స్వాగత ప్రభు, పెంటయ్య, వీరన్న, చేర్యాల ఆంజనేయులు, సత్యం, ఆంజనేయులు, చరణ్, రాము, పాండు, అనిల్, రాజు, నర్సింలు, రాజు, సతీష్, నిరంజన్, హనుమంతు, చక్రాల శ్రీనివాస్, సంగమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొండాపూర్ మేజర్ న్యూస్: ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరను పొందాలని టీజీఐఐసీ చైర్మన్ నిర్మలారెడ్డి అన్నారు. మంగళవారం కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్, తొగర్ పల్లి ల్లో దాన్యం కొనుగోలు కేంద్రాలను టీజీ ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ లు ప్రారంభించారు . ఈ సందర్భంగా టీజీఐసీ చైర్మన్ నిర్మల రెడ్డి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ తో కలిసి మాట్లాడుతూ 17శాతం తాలు తేమ లేకుండా నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. ప్రభుత్వం గ్రేట్ సన్ క్వింటాల్కు 2320 రూపాయలు కామన్ గ్రేడ్ ధర క్వింటాలకు 2300 రూపాయలు పొందాలని సూచించారు . ప్రభుత్వం సన్నా ప్రభుత్వం సన్న రకం వరికి ధాన్యానికి 500 రూపాయల బోనస్ ను కల్పించిందన్నారు . రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొంది ఆర్థికంగా లాభ పడాలని సూచించారు . తరుగు లేకుండా రైతులకు మోసం చేయకుండా ప్రభుత్వం ప్రతి గింజ కొనుగోలు చేస్తున్న అని రైతులను కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు గురి చేయకుండా ధాన్యాన్ని సేకరించాలని అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు, సొసైటీ చైర్మన్ లు పవన్ కుమార్, రాజు సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి , కాంగ్రెస్ నాయకు కాంగ్రెస్ నాయకులు ఎల్ .శ్రీకాంత్ రెడ్డి, నరసింహారెడ్డి, శ్రీనివాస్ గౌడ్ , బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు విఠల్ , టిఆర్ఎస్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి మల్లేశం, రాం చంద్రయ్య, ప్రేమానందం , తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో శ్రీనివాస్, ఏవో గణేష్ ఉన్నారు.

# నేడు నిజాంపేటలో కరెంటు అంతరాయం

రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని విద్యుత్ ఏఈ గణేష్,ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాంపేట మండల కేంద్రంలో రోడ్డు పక్కన ఉన్నటువంటి స్తంభాలు ట్రాన్స్ఫార్మర్ మరమ్మత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని దీనికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.

## ఎస్ఐ ని సన్మానించిన

# దళిత సంఘాల నాయకులు




రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల నూతన ఎస్ఐ గా పదవి బాధ్యతలు చేపట్టిన బండి.రాజేష్, ను నిజాంపేట మండల దళిత సంఘాల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గర్గుల శ్రీనివాస్, డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, తాజా మాజీ ఉపసర్పంచ్ కొమ్మట బాబు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు సుధాకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు అమర్,జనగామ స్వామి, మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు బండారి ఎల్లం, రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: చికిత్స పొందుతూ ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని గాంధారిపల్లిలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు వివరాలు...గ్రామానికి చెందిన జేజి జైలు(64) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత నెల 31న ఇంటి సమీపంలో ఉన్న కిరాణా షాపుకి వెళ్లి తిరిగి వస్తుండగా కళ్ళు తిరిగి రోడ్డుపై కింద పడ్డాడు. దీంతో తలకు గాయమైంది. చికిత్స నిమిత్తం అదే రోజు కుటుంబీకులు మెదక్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుండి మరుసటి రోజు హైద్రాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం ఈనెల 4న నిమ్స్ ఆస్పపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు రత్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# సన్న బియ్యంపై మీడియా, సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తే చట్ట రీత్యా చర్యలు

## : కమిషనర్ సివిల్ సప్లై

సంగారెడ్డి మేజర్ న్యూస్....రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న సన్న బియ్యం పథకంపై కొంతమంది మీడియా,సోషల్ మీడియాలో, త ప్పుడు వదంతులు వ్యాప్తి చేస్తున్నారని అలాంటి వాటిపై ఉపేక్షించేది లేదన్నారు. కావాలని తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే చట్టారీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో ఏదైనా సమస్యగా ఉంటే అధికారులు పరిష్కరిస్తారు కానీ కావాలని సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేసిన పలువు పై పలు జిల్లాల్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు సివిల్ సప్లై కమిషనర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# పోటాపోటీగా వడ్ల కొనుగోలు కేంద్రాలకు హాజరు

కొండాపూర్ మేజర్ న్యూస్: మండల పరిధిలోని మల్కాపూర్. మారేపల్లి. ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం( సొసైటీ ) లలో మంగళవారం టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మల్కాపూర్. మారేపల్లి. సొసైటీ చైర్మన్లు బి ఆర్ ఎస్ పార్టీకి చెందినవారు కావడంతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. అధికార కాంగ్రెస్ పార్టీ ఆత్మ కమిటీ చైర్మన్ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కావడంతో టి జి ఐ ఐ సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డిని వడ్ల కొనుగోలు ప్రారంభోత్సవానికి రావాలని ఆహ్వానించడంతో ఇద్దరు పోటాపోటీగా వచ్చారని చర్చ మండలంలో హాట్ టాపిక్ గా మారింది గత ప్రభుత్వ హయంలో జగ్గారెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు ఎక్కడ అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్ననీయకుండా అప్పుడు బి ఆర్ ఎస్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న నాయకులు అన్ని కార్యక్రమాలు వాళ్లే చేసుకున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. ఇప్పుడు మా ప్రభుత్వం వచ్చిందని మా ప్రభుత్వ హయంలో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుంటే బి ఆర్ ఎస్ నాయకులు కావాలని రాజకీయం చేస్తున్నరు. బి ఆర్ ఎస్ నాయకులు మాత్రం మా నాయకుడు ఎమ్మెల్యే ప్రభుత్వ కార్యక్రమాలన్నింటికీ హాజరయ్యే హక్కు ఉంటుందని అన్ని కార్యక్రమాలకు హాజరవుతున్నామని తెలిపారు.



ప్రజాప్రతినిధులకు హక్కు తో పాటు బాధ్యతలు కూడా ఉండాలి

గత వారంలో గంగారం గ్రామానికి చెందిన ఒక విద్యార్థి పిడుగుపాటుకు గురై మరణించాడు ఆ కుటుంబాన్ని పరామర్శించేందుకు భరోసా ఇచ్చేందుకు ప్రజాప్రతినిధులు వెళ్లకపోవడం బాధ్యతారాహిత్యం కాదా అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అధికారిక కార్యక్రమాలకు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలకు పోటాపోటీగా వెళ్లే ప్రజా ప్రతినిధులు తమ హక్కులను వినియోగించుకుంటున్నారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు సమస్యలు వస్తాయి వారి వద్దకు వెళ్లి పరామర్శించి మేము ఉన్నామనే భరోసా కల్పించే కనీస బాధ్యత ప్రజాపతినిధులకు ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# వరంగల్ సభకు ఉత్సాహంగా కదలండి

## - పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి

రామచంద్రపురం మేజర్ న్యూస్ : వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కు పార్టీ కార్యకర్తలు కొత్త ఉత్సాహంతో బయలుదేరాలని పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి పిలుపునిచ్చారు. మ-ుత్తంగి టి ఎస్ ఆర్ గార్డెన్ లో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ ,మాజీ జడ్పీటీసీ శ్రీకాంత్ గౌడ్ అధ్యక్షతన జరిగిన పటాన్చెరు పట్టణ మరియు మండల బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆదర్శ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, ఏప్రిల్ 27 సభ విజయవంతానికి గురించి దశా నిర్దేశం చేశారు. పండుగ వాతావరణంలో జరుగుతున్న ఈ సభ తెలంగాణ చరిత్రలో కొత్త అధ్యాయం లిఖించబోతోందని ఆయన చెప్పారు. అధికార కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత ఉందని, బీఆర్ఎస్ ను దూరం చేసుకుని






తప్పు చేశామని ప్రజలంతా పశ్చాత్తాప పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అడగని పథకాలు సైతం ఆచరణలో అమలు చేసి చూపించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. ఆ రోజు గ్రామ గ్రామాన పార్టీ జెండాలు ఆవిష్కరించుకుని, వరంగల్ బయలుదేరాలని సూచించారు. అనంతరం



వరంగల్ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను నేతలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,తెలంగాణ అధ్యమకారుడు సీనియర్ నాయకులు శ్రీధర్ చారి,ఆర్.సి పురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య,పటాన్చెరు డివిజన్ ,మండల బీఆర్ఎస్ ,మాజీ సర్పంచులు,ఉప సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్ వాడి చిన్నారుల వార్షిక గ్రాడ్యుయేషన్ డే

కొండాపూర్ మేజర్ న్యూస్ : అనంతసాగర్ లో అంగన్ వాడి చిన్నారులకు ఆటాలతో పాటు చదువు పోషకాహారం అందించి పాఠశాలలో చేర్పించే వరకు అంగన్వాడీ కేంద్రాలు చిన్నారులను తీర్చిదిద్దుతాయని అనంతసాగర్ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం కొండాపూర్ మండల పరిధిలోని అనంతసాగర్ లో ని అంగన్వాడి సెంటర్ లో అంగన్ వాడి నాలుగు సెంటర్ లా చిన్నారులకు యానివల్ గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా అనంతసాగర్ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను అందించి పిల్లలకు గ్రాడ్యుయేషన్ ధరింపజేశారు. చిన్నారులను తీర్చిదిద్దుతాయని అనంతసాగర్ మాజీ ఉపసర్పంచ్ ఇంద్రారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లు సునంద, అరుణ, నాగ రేఖ, సరిత , మాజీ విద్యాకమిటీ చైర్మన్ రామకృష్ణ, అంగన్ వాడి ఆయాలున్నారు.



# ఘనంగా నిర్వహించిన కాశీనాథ్ జన్మదిన వేడుకలు

రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్ మండలంలోని జంమ్గి గ్రామానికి చెందిన కాశీనాత్ జన్మదిన వేడుకలు తిరుమల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా కోరుకుంటు నిండు నూరేళ్లు చల్లగా జీవించాలని పలువురు దివించారు ఈయొక్క కార్యక్రమంలో తిరుమల శ్రీకాంత్, సంతోష్ పాటిల్, ఒగ్గు నాగరాజు, అశోక్, దశరథ్,పవన్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు



# ఆత్మీయ మిత్రునికి ఆత్మీయ పలకరింపు



కొండాపూర్ మేజర్ న్యూస్:ఆత్మీయ మిత్రుడు గిర్మాపూర్ మాజీ సర్పంచ్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు మల్లేశం ఇంటికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ వెళ్లారు. ఇటీవల మల్లేశం కొత్త ఇల్లు కట్టుకున్నాడు. తన ఇంటికి రావాల్సిందిగా ఎమ్మెల్యే ను కోరగా ఆయన అభిమానాన్ని మన్నించి ఆయన ఇంటికి వెళ్లి తేనీటి విందును స్వీకరించారు. శాలువాతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ను మల్లేశం ఘనంగా సత్కరించారు చాలాకాలం తర్వాత తన గురువుగారిని కలుసుకోవడం ఆనందంగా ఉందని మల్లేశం తన సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

## - నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపు విజయవంతం







రామాయంపేట మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాల్లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమని నిజాంపేట సబ్ ఇన్స్పెక్టర్ బండి రాజేష్ కొనియాడారు. మంగళవారం నాడు నిజాంపేట మండల కేంద్రంలో తుప్రాన్ వి ఎస్ టి ఇండస్ట్రీస్ సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.. నిజాంపేట గ్రామంలో మెగా వైద్య క్యాంపును నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి కార్యక్రమాలను మళ్లీ నిజాంపేట మండలంలో కొనసాగిస్తే తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సింగం శ్రీనివాసరావు, జిల్లా చైర్మన్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వివిధ ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలు, మెగా వైద్య క్యాంపులు, ఇతర సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. కాగా నిజాంపేట గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య మెగా క్యాంపుకు అక్కడి ప్రజల నుండి మంచి స్పందన లభించింది. మల్లారెడ్డి ఆసుపత్రికి చెందిన డాక్టర్లు ఉమేష్ రఘు ప్రసాద్, సాయి సురమి, అభినవ్, చంద్రశేఖర్, అరుణ్ కాంత్ రెడ్డి, ప్రణీత, శ్రీ చరిత్ర శిబిరములో పాల్గొని పేషెంట్లకు వైద్య సేవలు అందించారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రమ్యశ్రీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రీతి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి డి. జి . శ్రీనివాస శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి, మద్దెల సత్యం, దామోదర్ రావు, లక్ష్మణ్ యాదవ్ , వంగరీ కైలాస్ ,తోట శ్రీనివాస్,. మాధవరెడ్డి, తిరుపతి, స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు రావిపల్లి అమర సేవా రెడ్డి, పంజ మహేందర్, సుధాకర్ తో పాటుగా నరేందర్ , వినయ్ గౌడు,. తిరుపతి, మహేష్, తమ్ములి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికలకు ఏర్పాట్లు : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి...జిల్లాలో ఉన్న ప్రాధమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారుల ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ... జిల్లాలో మొత్తం 34 సంఘాలకు నిర్వహించవలసివున్నది . అందులో 11 మత్స్య పారిశ్రామిక సంఘాల కు బ్యాలెట్ బాక్సల ద్వారా ఎన్నికలు నిర్వహించబడతాయని , మిగిలిన 23 ప్రాధమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల హ్యాండ్ రైజింగ్ ద్వారా అధ్యక్షులను ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు .పోలింగ్ కేంద్రాలఏర్పాటుకు కొరకు రెవెన్యూ అధికారులకు తగు చూచనలు జారీచేశారు . పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, ఫర్నిచర్, మౌలిక వసతులు కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎన్నికల కోసం ఎన్నికల సిబ్బందిని సిద్ధం చేయాలని, వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలని కోపరేటివ్ అధికారులు ఆదేశించారు. జిల్లాలో ఏవైనా సమస్యత్మక పోలింగ్ కేంద్రాలు ఉంటే గుర్తించి, పోలీస్ సిబ్బందిని నియమించాలని పోలీస్ శాఖను ఆదేశించారు. సహకార శాఖ, పోలీసు, రెవెన్యూ శాఖల సమన్వయంతో జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘల ఎన్నికలను పూర్తి చేయాలన్నారు. ప్రాధమిక మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అయ్యేవరకు ఎన్నిక లులకు ఏర్పాట్లు పూర్తి చేయాలనీ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాధురి, అదనపు ఎస్పీసంజీవ్ రావు , జిల్లా మత్యశాఖాధికారి ఆర్ ఎల్ మధుసూదన్, డి పి ఓ సాయి బాబా , డి సి ఓ కిరణ్ కుమార్ , ఆర్ డి ఓ లు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు .

## అర్హులైన ,పేదలకే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి : జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పంచాయతీరాజ్ అధికారులు,గృహ నిర్మాణ శాఖ అధికారులు, మునిసిపల్ అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని, జిల్లా లో వేసవిలో త్రాగునీటి ఇబ్బంది ఎత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.




ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ అర్హతల పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని ఈ నెల 18 నుంచి 21 వరకు లబ్ధిదారులను గుర్తించాలన్నారు. స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామా, మండల ప్రత్యేక అధికారుల సమన్వయంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఇప్పటికే జిల్లాలో పైలెట్ ప్రాజెక్టుగా చేసిన గ్రామాలు కాకుండా జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారుల గుర్తింపు కావాలని తెలిపారు.ఈనెల 17 నుంచి లబ్ధిదారులు దరఖాస్తు చేసుకున్న లిస్టును అధికారులకు అందిస్తామన్నారు.దరఖాస్తు చేసుకున్న దానిలో అర్హత గల వారిని గుర్తించాలన్నారు.లబ్ధిదారులకు లిస్టును మే 2 తారీఖున డిస్ప్లే చేస్తామన్నారు. నియోజవర్గానికి 3500 ఇండ్లు తోపాటు 20 శాతం అదనంగా జనాభా ప్రాతిపదికన ప్రభుత్వం కేటాయించిందన్నారు.వేసవిలో తాగునీటి అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా పరిషత్ సీఈవో జానకి రెడ్డి , జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, పిడి హౌసింగ్ చలపతిరావు, అడిషనల్ డి ఆర్ డి ఓ బాలరాజు, ఎంపీడీవోలు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు నీట మునిగి వ్యక్తి మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: ప్రమాదవశాత్తు నీట మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన పాపన్నపేట గ్రామ శివారులోని సాలం చెరువులో మంగళవారం చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం మేరకు... మండల పరిధి నర్సింగరావుపల్లి తండాకు చెందిన లూనావత్ గోపాల్ (39) బిక్షాటన చేసుకుంటూ జీవితం గడుపుతున్నాడు. రోజు మాదిరిగానే ఈనెల 12న ఇంట్లో నుండి బయటకు వెళ్లాడు.పాపన్నపేట గ్రామ శివారులోని స్నానం చేసేందుకు సాలం చెరువు వద్దకు వెళ్ళాడు.ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు.మంగళవారం సాలం చెరువు వైపు వెల్లిన స్థానికులకు చెరువులు మృతదేహం కనిపించింది.పోలీసులకు సమాచారం అందించగా వారు ఘటన స్థలానికి చేరుకొని స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికి తీశారు.గోపాల్ గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మెదక్ జిల్లా ఆసుపత్రికి తరలించి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## యుడైస్ సర్వేలో పాఠశాల వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలి : డీఈఓ వెంకటేశ్వర్లు



సంగారెడ్డి మేజర్ న్యూస్....సంగారెడ్డి జిల్లాలో ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం నుంచి ప్రారంభమైన యుడైస్ సర్వేలో అన్ని వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ, “పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, మౌలిక వసతుల వివరాలను సమగ్రంగా పరిశీలించాలి. ఏవైనా పొరపాట్లు ఉంటే, యుడైస్ వెబ్సైట్లో సరిదిద్దుకోవాలి,” అని హెచ్చార్జీ (ఎచ్.ఎం)లకు సూచించారు.ఈ సర్వే ద్వారానే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితిని అంచనా వేసి పలు అభివృద్ధి చర్యలు తీసుకునే అవకాశముంటుందని ఆయన వివరించారు.

## వైభవంగా రేణుకా మాతా అభిషేకం ప్రత్యేక పూజలు



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం లోని రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అమ్మను దర్శించుకుంటే అన్ని శుభాలే అని తిమ్మన్నగారి స్వర్గీయ శ్రీనివాస్ పుష్పల కుమారుడు సాకేత్ అన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ 4 వ వార్షికోత్సవము అనంతరం 69 వ మంగళవారం నాడు తిమ్మన్నగారి స్వర్గీయ తిమ్మన్నగారి శ్రీనివాస్ పుష్ప దంపతుల కుమారుడు సాకేత్ ల చే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక, అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణశర్మ,సాగరికలమంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలోరామకృష్ణ గౌడ్, రాజగౌడ్, శివకుమార్ గౌడ్, లక్ష్మి నారాయణ గౌడ్ ,సుధాకర్ గౌడ్, దీక్షిత్ గౌడ్ సత్యనారాయణగౌడ్, ఛత్రపతి శివాజి యూత్, సంఘం మిత్ర సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమం



సంగారెడ్డి మేజర్ న్యూస్....సదాశివపేటలో మంగళవారం అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా అగ్నిప్రమాదాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ అధికారి బిక్షపతి పాల్గొని మాట్లాడారు. అగ్నిప్రమాదాలు జరిగితే తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఆయన సమగ్రంగా వివరించారు.”అగ్ని ప్రమాదం జరిగినప్పుడు భయపడకుండా ధైర్యంగా వ్యవహరించాలి. ప్రాథమిక చర్యల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి,” అని బిక్షపతి అన్నారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రవికుమార్, శ్రీశైలం, రాజ్ కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 2025-26 విద్యా సంవత్సరానికి పాఠ్యపుస్తకాల సరఫరా ప్రారంభం



సంగారెడ్డి మేజర్ న్యూస్.... 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించిన పాఠ్య పుస్తకాలు జిల్లా విద్యాధికారి కార్యాలయానికి చేరడం ప్రారంభమైంది. జిల్లాలో మొత్తం 9.50 లక్షల పుస్తకాల అవసరం ఉండగా, ఇప్పటివరకు సుమారు 30 వేల పుస్తకాలు మాత్రమే అందినట్లు అధికారులు తెలిపారు.ఈ నేపథ్యంలో జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, “మరో 15 రోజుల్లో అన్ని పుస్తకాలు పూర్తిగా జిల్లాకు చేరే అవకాశం ఉంది. అన్ని పుస్తకాలు వచ్చిన తర్వాత ఎంఆర్సీ ల ద్వారా పాఠశాలలకు పంపిణీ జరుపుతాం,” అని తెలిపారు.విద్యార్థులకు సమయానుసారంగా పుస్తకాలు అందించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.